క్లుప్తంగా

ఎమ్మెల్సీ సునీతకు అక్షతలు అందజేత



ఎమ్మెల్సీ సునీతకు అక్షతలను అందిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

చీరాల: అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షతలను గురువారం విశ్వహిందు పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు ఆమె నివాసంలో అందించారు. కార్యక్రమంలో జిల్లా సేవక్ ప్రముఖ్ గుగ్గిలం తులసీరావు, చీరాల కార్యనిర్వాహకులు కె.మహేష్, చుండూరు అశోక్‌కుమార్, నాసిన మణికుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానం



భద్రారెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని అనమనమూరు గ్రామంలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం, హెల్త్‌సెంటర్, సెంటర్ లైటింగ్‌ను టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రారంభించనున్నట్లు సర్పంచ్ జంపు హరిబాబు తెలిపారు. ఈసందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీ భద్రారెడ్డిలకు సాదరంగా ఆహ్వానం పలికినట్లు సర్పంచ్ తెలిపారు.

నేటి నుంచి ఎడ్ల పోటీలు

పర్చూరు (చినగంజాం): మండలంలోని అన్నంబొట్లవారిపాలెంలో శుక్రవారం నుంచి 36వ జాతీయ స్థాయి ఎడ్ల పందేలు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కొనకంచి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్ల పోటీలు ఈ నెల 18వ తేదీ వరకు జరుగుతాయన్నారు. వివిధ విభాగాల్లో నిర్వహించే ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి పలు ఎడ్ల జతలు పాల్గొంటాయని తెలిపారు. సీనియర్స్ విభాగంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.1,00,116, రెండో బహుమతి రూ.75,116, జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి రూ.70,116, రెండో బహుమతి రూ.55,116గా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 13వ తేదీన అన్నంబొట్లవారిపాలెంలో పోటీళ్ల పందెలు పోటీలు కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

హుషారుగా ఆడుదాం.. పాడుదాం



మేదరమెట్లలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



బల్లికురవలో కబడ్డీలో తలబడుతున్న జట్టు

- కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న యువ క్రీడాకారులు

మేదరమెట్ల/జే.పంగులూరు/బల్లికురవ: ఆడుదాం ఆంధ్రా పోటీలు యువ క్రీడాకారులకు ఒక వేదిక లాంటిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు గురువారం ఆయా మండల కేంద్రాల్లో ఉత్సాహంగా సాగుతున్నాయి. కొరిశపాడు మండలంలో నిర్వహిస్తున్న పోటీలును రెండో రోజు మేదరమెట్ల జెడ్పీ హెచ్ ఎస్, సెయింట్ ఆర్నాల్డ్స్ స్కూల్‌లో నిర్వహించారు. కబడ్డీ, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారులు నైపుణ్యాలను ప్రదర్శించారు. క్రీడల పోటీలను ఎంపీడీవో సురేష్‌బాబు, తహశీల్దార్ సుశీల, ఈవోలు దుర్గ, శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

☛ ఆడుదాం ఆంధ్రా పోటీల్లో గ్రామాల్లో యువతీ, యువకులు, ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొనాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. బల్లికురవ ఉన్నత పాఠశాల, కేజీబీవీలో పోటీలు నిర్వహించారు ఈవోఆర్డీ సుమతి, పీడీ పాల్గొన్నారు.

☛ పంగులూరు జూనియర్ కళాశాలలో, బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ముప్పవరం, కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా పోటీలు జరిగాయని ఎంపీడీఓ రామాంజినేయలు తెలిపారు. ఈ పోటీలు గ్రామస్థాయిలో గెలుపొందిన జట్లకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించనట్లు ఎంపీడీఓ రామాంజినేయలు తెలిపారు.

హుషారుగా ఆడుదాం..

యద్దనపూడి: గ్రామీణస్థాయి నుంచి క్రీడా కుసుమాలను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు ప్రవేశపెట్టిందని ఎంపీడీఓ కృష్ణకుమారి తెలిపారు. పూనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈక్రికెట్ పోటీల్లో 8 టీములు పాల్గొనగా యనమదల సచివాలయం, జాగర్లమూడి సచివాలయ పరిధిలోని క్రీడాకారులు ఫైనల్స్‌కు చేరగా యనమదల టీమ్ ప్రథమస్థానం, జాగర్లమూడి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు భాగ్యరాజు, సర్పంచ్ మేకా సుధాకర్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.



యద్దనపూడి: క్రీడాకారులతో ఎంపీడీఓ, అధికారులు



ముప్పవరంలో క్రికెట్ పోటీలకు తలపడుతున్న క్రీడాకారులు

ఎన్నో ఏళ్ల సమస్యకు లభించిన పరిష్కారం



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న సొసైటీ ప్రతినిధులు

చీరాల టౌన్: ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని తోటవారిపాలెం సొసైటీ భూములను అర్హులైన వారికి అందించడంలో తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు పాత్ర ముఖ్యమైందని పలువురు నాయకులు అన్నారు. తోటవారిపాలెం సొసైటీలోని సభ్యులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి చేతుల మీదుగా పట్టాలు అందుకున్న తోటవారిపాలెం సొసైటీ సభ్యులు, ప్రతినిధులు గురువారం తహశీల్దార్ ప్రభాకరరావును ఘనంగా సన్మానించారు. సొసైటీ భూముల సమస్యను పరిష్కరించి పేద ప్రజలకు అండగా నిలిచిన తహశీల్దార్ సేవలను కొనియాడారు. భూ సమస్యల పరష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న టీడీ సురేష్‌బాబు, ఆర్ఐలు అర్జున్, శేఖర్, వీఆర్వో సుబ్బారావులను సన్మానించి కృతజ్ఞత చాటుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు స్వామిదాస్, జోసఫ్, యేసోబు, ఇమ్మానియేల్, పరిశుద్ధరావు, సాల్మన్‌రాజ్, ఫ్రాన్సిస్ ఉన్నారు.

ఉద్యాన పంటల్లో సస్యరక్షణ తప్పనిసరి



మిరప పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త శివ, వ్యవసాయ సిబ్బంది.

మేదరమెట్ల: రైతులు ఉద్యాన పంటల్లో సస్యరక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా చీడపీడలను నివారించవచ్చని దర్శి కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్త డాక్టర్ ఎం.శివ అన్నారు. కొరిశపాడు మండలంలోని రావినూతల, కొరిశపాడు, పీ.గుడిపాడు గ్రామాల్లో సాగు చేస్తున్న ఉద్యాన పంటలను ఆమె గురువారం పరిశీలించారు. ఉద్యాన పంటలో ఒకటైన రేగులో కాయకుళ్లు తెగులు ఎక్కువగా కనిపిస్తుందని దాని నివారణకు టేబుకొనాజోల్ 1.5 గ్రాములు వారానికి ఒక సారి చొప్పున రెండు దఫాలుగా పిచికారీ చేసుకోవాలన్నారు. మిరప పంటలో బొబ్బరి తెగులు, పక్షికన్ను తెగులు కనిపిస్తుందని నివారణ కోసం స్ట్రెప్టోక్సిస్ స్ట్రోబిన్ మందును తగిన మోతాదులో మొక్కలు బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉష, ఏవో శ్రీనివాసరావు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కుల గణన సర్వేపై సిబ్బందికి శిక్షణ



సర్వేపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో గురువారం అధికారులు సమగ్ర కుల గణన సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సచివాలయాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు వలంటీర్లకు సమగ్ర కుల గణన సర్వేపై అవలంబించాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి నితిన్, ఏవో కె బసవరాణి తదిదరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం

బల్లికురవ: ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో2 కె. రమేష్‌బాబు అన్నారు. గురువారం స్థానిక కార్యలయంలో వైదన, పెదఅంబడిపూడి ఉన్నాత పాఠశాలలు, కేజీబీవీ చెన్నుపల్లి ముక్తేశ్వరం, పాతమల్లాయపాలెం, కొప్పరపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలోని 184 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. మొదటి విడతలో 270 మందికి అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

అంజన్నకు దశసహస్ర కదలీ ఫలార్చన



కదలీఫలార్చనలో ప్రసన్నాంజనేయ స్వామి

అద్దంకి: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామికి గురువారం అమావాస్య సందర్భంగా దశసహస్ర అరటిపళ్లతో పూజ చేశారు. దీనిలో భాగంగా ఉదయం అర్చకులు వేద స్వస్తితో ఆలయ ప్రదక్షిణ, గోపూజ, వినాయక, సుబ్రహ్మణ్య స్వామికి పూజ, ఉత్సవాహనానికి పూజ నిర్వహించారు. తరువాత ఆంజనేయస్వామికి అభిషేకం, విశేష ద్రవ్యాలతో అభిషేకం చేశారు. దాతలు సమర్పించిన పదివేల అరటిపళ్లతో పదకొండు వరుసలుగా వేదపారాయణంతో పూజ చేశారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉభయ దాతలకు ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాన్ని ఆలయ ఏసీ సుభద్ర పర్యవేక్షించారు.



సంతకం చేస్తున్న సమన్వయకర్త హనిమిరెడ్డి

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు గర్వకారణం

అద్దంకి రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అతిపెద్దదైన అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దేశానికే గర్వకారణమని అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పంకు మద్దతు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని సంతకం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు హనిమిరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ



దివ్యాంగులకు దుప్పట్లు అందజేస్తున్న సభ్యులు

అద్దంకి రూరల్: ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక బంగ్లారోడ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేశారు. దివ్యాంగులైన 45 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ ఐక్యవేదిక అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు మాట్లాడుతూ కమిషన్ చైర్మన్ పదవికే వన్నెతెచ్చారన్నారు. కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, యు. దేవపాలన, జీ. ఏడుకొండలు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, శ్రీమన్నారాయణమూర్తి, రామకృష్ణ, వీఎల్ లక్ష్మీనారాయణ, బండారు చంటి, అల్లడి ఆంజనేయులు, పులి వికాస్, మంచు హనుమంతరావు, రావూరి డేవిడ్ సన్, కోటేశ్వరరావు, మొండ్రు వెంకటేశ్వర్లు, అంకం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పీఎంఈజీపీలో డెయిరీ యూనిట్ల మంజూరు



రుణాలపై మాట్లాడుతున్న ఏరియా కోఆర్డినేటర్

బల్లికురవ: పీఎంఈజీపీలో బల్లికురవ మండలానికి పాడి గేదెల కొనుగోలుకు 200 యూనిట్లు మంజూరైనట్లు వైఎస్సార్ కేపీ ఏరియా కోఆర్డినేటర్ కె. రవికుమార్ తెలిపారు. గురువారం బల్లికురవ, పెదఅంబడిపూడి కొప్పరపాడు కొణిదెన బ్యాంకు మేనేజర్లతో పొదుపు మహిళలకు గేదెల కొనుగోలుకు రుణాలు ఇవ్వాలని విన్నవించారు. ఒక్కో యూనిట్‌లో రెండు గేదేల కొనుగోలుకు రూ. 2 లక్షలు రుణం అందజేస్తాని, దీనిలో 35 శాతం సబ్సిడీ వర్తిస్తుందని అర్హులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అంతకు ముందు కార్యాలయంలో సీఐఎఫ్, బీఆర్ ఎఫ్, స్త్రీనిధి జల్‌జీవన్ మిషన్ బ్యాంకు ఖాతాలపై రివ్యూ చేశారు. కార్యక్రమం శ్రీనిధి పీఎఫ్ బీ. సురేంద్రబాబు పాల్గొన్నారు.

జీపీడీపీ ప్రణాళికలతో గ్రామాభివృద్ధి



శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బల్లికురవ: ప్రభుత్వం 2024- 25 సంవత్సరానికి గ్రామాల అభివృద్ధికి యాక్షన్ ప్లాన్‌ను జీపీడీపీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో 20 సచివాలయాల సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్‌లతో శిక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని అభివృద్ధి పనులను గుర్తించి గ్రామసభ ద్వారా ఆమోదాలు తీసుకోవాలన్నారు. ఆమోదం తీసుకున్న పనులను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. శిక్షణ సమావేశంలో ఈవోఆర్డీ సుమతీ, పీఆర్ ఏఈ హనుమంతరావు, కార్యాలయం ఏవో రాంబాబు పాల్గొని మాట్లాడారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేదలకు వరం



హెల్త్‌కార్డుల పంపిణీలో వైద్యాధికారి, ఈఓపీఆర్డీ, ఎంఈఓలు

కారంచేడు: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వార సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందించే గొప్ప వరమని ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రమైన కారంచేడు-2 గ్రామ సచివాలయ ప్రాంగణంలో హెల్త్ అండ్ వెలనెస్ సెంటర్ (హెచ్‌డబ్ల్యూసీ)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుత ప్రభుత్వంలో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్క అర్హుడికి రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలు పొందే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో కారంచేడు పీహెచ్‌సీ వైద్యాధికారి కే జెస్సీరాణి, ఎంఈఓ ఎం వెంకటేశ్వర్లు, సీహెచ్‌ఓ పీ శాంతిప్రియ, శ్రీనివాసరావు, లక్ష్మీ తిరుపతమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

థ్యాంక్స్ టు సీఎం జగన్

మార్టూరు: విజయవాడలో ఆవిష్కరణకు సిద్ధం అవుతున్న అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహ స్థాపనకు శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వైఎస్సార్ సీపీ నాయకుడు కావూరి జయకుమార్ ప్రారంభించిన పాదయాత్ర శుక్రవారం రాత్రి మార్టూరు చేరింది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన జయకుమార్ ఈనెల 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు థ్యాంక్స్ టు సీఎం వైఎస్ జగన్ పేరుతో విజయవాడ స్వరాజ్యం మైదానం వరకు సాగుతుందని రవికుమార్ తెలిపాడు. సందర్భంగా మార్టూరులో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ జయకుమార్‌ను కలిసి పాదయాత్ర విజయవంతం కావాలంటూ అభినందించారు.

కాలనీలు కాదవి.. ఊళ్లు

- నెరవేరిన పేదల సొంతింటి కల
- ఇచ్చిన నాటికి నేటికీ పెరిగిన భూమి విలువ
- నియోజకవర్గంలో 5,806 ఇళ్ల మంజూరు
- లబ్ధిదారులకు రూ. 8.53 కోట్లు చెల్లింపు



వేమూరిపాడు లేఅవుట్‌లో నిర్మించిన ఇళ్లు

అద్దంకి: ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి.. పోయాయి. వారి కల మాత్రం నెరవేరలేదు. అద్దె ఇళ్లల్లో ఉంటుంటే బతుకు భారంగా మారేది. వచ్చిన సంపాదనంతా అద్దె ఇంటికి పెడుతుండటంతో ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోయేవి. దీంతో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయింది. సరిగా ఈ ఐదేళ్లలో పరిస్థితి మొత్తం పూర్తిగా మారిపోయింది. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన మార్క్ పాలన చూపిస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ అర్హులందరికీ ఇళ్ల స్థలం మంజూరు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత భూ సేకరణతో జగనన్న లే అవుట్‌లు వేసి అధికారులు పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. ఆ స్థలాల్లో లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేసుకోవడంతో పేదల సొంతింటి కల నెరవేరినట్లైంది. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న పేదలు తమ సొంతింటిలో ఆనందంగా జీవిస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 5,806 గృహాలు మంజూరు కాగా ఇప్పటికే 1442 ఇళ్లు పూర్తై గృహ ప్రవేశాలు చేశారు. 2500కు పైగా గృహాలు చివరి దశ నిర్మాణంలో ఉన్నాయి.



బల్లికురవ లేఅవుట్‌లో నిర్మించిన ఇళ్లు

ప్రభుత్వ పరంగా సాయం..

ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో లబ్ధిదారుడు ఇంటిని నిర్మించుకునేందుకు నాలుగు ట్రక్కుల ఇసుక ఉచితంగా ఇచ్చింది. తక్కువ ధరకే 342 కిలోల ఇనుము, 90 బస్తాలు సిమెంటు అందజేసింది. డ్వాక్రా ద్వారా రూ.35 వేల రుణం ఇప్పించడంతో పాటు ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు ఇస్తోంది. ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత ఇంకుడు గుంతకు రూ.6 వేలు చెల్లిస్తోంది. వీటితోపాటు సొంత స్థలాల్లోనూ లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకున్నారు.

కాలనీల్లో వసతులు..

జగనన్న కాలనీల్లో ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తోంది. దాదాపు మూడొంతుల లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకున్న కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, బోర్లు, విద్యుత్ లైన్లు వేయడం పూర్తి చేశారు. కాలనీలకు రహదారి సౌకర్యాన్ని కల్పించారు. ఇటీవల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి కాలనీలను సందర్శించి సమస్యలను వెంటనే తీరుస్తామని, వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు.

జగనన్న చలువతో సొంతింట్లో ఉంటున్నాం..



జగనన్న చలువతో సొంతింటి కల నెరవేరింది. ఇచ్చిన స్థలంలో సొంతిల్లు నిర్మించుకొని ఉంటున్నాం. అంతకు ముందు ఈ మాత్రం ఇంటి స్థలం ఇచ్చిన వారే లేరు. ఎన్నిసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగినా కాళ్ల చెప్పులు అరగడం తప్పా.. సమస్య తీరిందేమీ లేదు. అందుకే మేము జగనన్ననకు రుణపడి ఉంటాం.

-రమేష్ సత్య, బల్లికురవ

ఇంటి బాధ తీరింది..



ఇల్లు లేదు.. స్థలం లేదు. ఎక్కడ ఉండాలో అని నిరాశ చెందాం. గత ప్రభుత్వాల్లో అధికారులు, నాయకుల చుట్టూ తిరిగినా జానెడు స్థలం దొరకలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మాకు సొంతింటి కల నెరవేరింది. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో కాలనీలో ఇల్లు నిర్మించుకుని అందులో ఉంటున్నాం. ఒక మాకు ఇంటి దిగులు లేదు. సీఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

యేసమ్మ, బూదవాడ, జే.పంగులూరు

కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి

చీరాల రూరల్ : కాంగ్రెస్ పార్టీ చీరాల పట్టణ మహిళా అధ్యక్షురాలిగా తేళ్ల విజయలక్ష్మిని ఎంపిక చేశారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవరపల్లి రంగారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కె. యానిగ్రేస్ ఫ్లారి చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ ఎంపీ జేడీ శీలం, జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు ఆదేశాల మేరకు విజయలక్ష్మికి నియామక పత్రాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

మిచాంగ్ తుఫాన్ బాధితులకు పరిహారం



బాధితులకు పరిహారం పంపిణీ చేస్తున్న తహశీల్దార్

బల్లికురవ: మిచాంగ్ తుఫాన్‌తో దెబ్బతిన్న బాధితులకు ప్రభుత్వం పరిహారం అందజేసిందని తహశీల్దార్ కె. రవిబాబు అన్నారు. గురువారం కార్యాలయంలో కొమ్మినేనివారిపాలెం, నక్కబొక్కల పాడు, వల్లాపల్లి గ్రామాలకు చెందిన బాధితులు ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు రావూరి మాణిక్యమ్మ, జంధ్రాజుపల్లి ఏలియ, పాలెం వెంకటేశ్వరరెడ్డి, రిసర్వే టీబీ, ప్రహర్ష పాల్గొన్నారు.